మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 23 నవంబరు 2023 | పేజీలు 8

- మలుపులు తిప్పుతున్న వృద్ధనేతల పోటీ
- గల్లీ టు ఢిల్లీ పోరాటం గంగపాలు
- అత్యంత అవినీతిపరులన్న వారితోనే ఆలింగనాలు
- కోర్టు కేసులకు మంగళం?
- నిన్న ఛీదరింపులు నేడు కౌగిలింతలు

**పో**రుబాటలో ఆయన గురించి వేరే చెప్పనక్కరలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ న.2గా వెలుగొందాడు. రాజకీయంగా, చట్టపరంగా పట్టు సడలకుండా పోరు సలిపాడు. కింది కోర్టునుండి సుప్రీం దాకా నేటికి ఆ పోరు కొనసాగుతూనే ఉంది. ఆకస్మాత్తుగా రూటు మార్చాడు. సవాలు విసిరిన వారిముందే తల వంచాడు. జైలుకు పంపుతానంటూ సవాలు విసిరి తానే ప్రగతి భవన్‌లో భందీగా మారాడు. ఏయ్ అన్న నోటితోనే హాయ్ అంటూ కౌగిలింతలు పెట్టుకున్నాడు. తిట్టిన నోటితోనే పొగడ్తలు గుప్పిస్తు న్నాడు. సామాన్యుడినుండి రాజకీయ పండితులదాకా, విపక్షాలనుండి సొంత అనుచరులదాకా ఆయనగురించి తెల్సిన ప్రతిఒక్కరూ ముక్కున వేలేసుకునేలా చేశాడు. ...డైపర్‌లు వేసుకునే వయస్సులో రాజకీయాలు అవసరమా అంటూ చులకన మాటలు. ముసలోడికి పెళ్లిచేస్తే ఏం ప్రయోజనం అదేనాకుచేస్తే... నంటూ ఎద్దేవాలు వెక్కిరింతలు అలా చులకన కాదుకాదు అత్యంత దారుణంగా దూషించిన వ్యక్తి గొడుగునీడనే చేరాడు. ఈ ఎన్నికల్లో సదరు సీనియర్ నేత నాగర్ కర్నూల్ అంటే ఆయనే అన్న స్థాయినుండి నాగర్‌కర్నూల్‌అంటేనే ఆయనది ఇదేం నిర్ణయం అన్న పరిస్థితికి దిగజారింది. మూడున్నర దశాబ్దాలుగా వైద్యుడిగా, రాజకీయనేతగా పెంచుకున్న గ్రాఫ్ ఒక్కసారిగా దిగజార్చుకున్నాడా అన్న భావన సర్వత్రా వ్యక్తమవుతున్నది. ఆయనే నాగం జనార్ధన్ రెడ్డి. ఇంతకాలం చేసిన పోరు దారి తప్పిందన్న భావనకూడా సర్వత్రా వ్యక్త మవుతున్నది.

*- నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్*

# దారితప్పిన పోరు


కెసిఆర్ మర్రిలపై నాగం అగ్రహం


ఇద్దరు ఒక్కరుగా జనార్ధన్ రెడ్డిలు


నాగం పై మర్రి దురుసు మాటలు

- రాజకీయాల్లో పార్టీలు మారడం ఆరోపణలుప్రత్యారోపణలు సర్వసాధారణం. నాగర్‌కర్నూల్ రాజకీయాల్లో సైతం కొత్తేమీ కాదు. ఐతే ఈ ఎన్నికలకు మాత్రం ఓ ప్రత్యేత ఉంది. రాజకీయ మిత్రులు శత్రువులుగా బద్ద శత్రువులు ఆత్మీయులుగా మారారు. ఇదీ రాజకీయాల్లో సర్వసాధారణమే కావచ్చు.

కానీనాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో గత రెండు ఎన్నికల్లో శత్రువుకు శత్రువు మిత్రుడు అన్న పాలసీ అమలవుతుంది. నాగర్‌కర్నూల్‌లో నాగం కూచకుళ్ల మిత్రత్వం రాజకీయ శత్రుత్వం తెల్సినవిషయమే గత ఎన్నికల్లో తనకు టిక్కెట్టు దక్కలేదంటూ ప్రతిపక్ష పార్టీ నేత మర్రికి కూచకుళ్ల మద్దతు పలికారు. సేమ్ అదే సీన్ ఇప్పుడు రిపిట్ అయింది. నాగంకు టిక్కెట్టు దొరకలేదని అదే ప్రతిపక్ష నేత మర్రికినాగం మద్దతు పల్కుతున్నారు. పార్టీ మారడం మద్దతు పల్కడంలో

మిగతా 2లో

## మక్తల్ గడ్డపైన ఎగిరేది కాషాయ జెండానే

### బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో గార్లపల్లి రోడ్ లో బీజేపీ భారీ భహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ సభకు ముఖ్య అతిథులుగా బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, కోలార్ యం.పి మునిస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య పాల్గొన్నారు. ఈ సభ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన వైఫల్యం గురించి అహంకారపు కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని తన సొంత గ్రామం గజ్వేల్ లో రైతుల భూములను దౌర్జ్యానికి పాల్పడిన వారి నాయకులపై ఇప్పటివరకు చర్య తీసుకోలేదని దళిత బంధు పేరుతో దళితులను మోసం చేశారని అటుకులు తిని ఉద్యమం చేసిన

మిగతా 2లో



## కెసిఆర్ మోదీ ఓవైసీ ముగ్గురు తోడు దొంగలే

- పేదలను ఆదుకోవడంలో బిజెపి బీఆర్ఎస్ నిర్లక్ష్యం
- 2017లో కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి
- కాలేశ్వరం అదే కేసీఆర్‌కు కాటేశ్వరం అవుతుంది
- బిజెపి బీఆర్ఎస్ 420లతో మరోసారి చేతులు కలపవద్దండి
- ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున్ కార్‌గే



**అల్లంపూర్/ ఐజ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కెసిఆర్ ఓవైసీ అటు కేంద్రంలో మోదిని నమ్మవద్దని ముగ్గురు తోడుదొంగలై తెలంగాణ రాష్ట్రాన్ని దోచేస్తున్నారని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున్ కార్ గే అన్నారు. బుధవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ పట్టణ కేంద్రంలో ప్రజా గర్జన సభను

మిగతా 2లో





# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. అభివృద్ధి ఆగినట్లే

### - సంక్షేమ పథకాలు కావాలా... సంక్షోభం కావాలా - మహబూబ్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభలో సియం కెసిఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలు సంపూర్ణంగా కొనసాగాలి అంటే మరోసారి టిఆర్‌యస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి అని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన టిఆర్‌యస్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభకు టిఆర్‌యస్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. సియం కెసిఆర్ మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి ఆగినట్లేనని తెలిపారు. బంగారు తెలంగాణ దిశగా తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఇక్కడ సంక్షేమ పథకాలు కావాలా? లేక సంక్షోభం కావాలా? తేల్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జరుగబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించుకొని ఓట్లు వేయాలని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక చరిత్ర ఉందని ఆయన పేర్కొన్నారు. తాను గతంలో మహబూబ్‌నగర్ నుండే పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసి గెలుపు సాధించానని విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇక్కడి ప్రజలకు ఎప్పూడు ఋణపడి ఉంటాను అని అన్నారు. రాయి వేరే, రత్నం వేరే అనేది గ్రహించి ప్రజలు ఎన్నికల్లో ఓట్లు వేయాలని ఆయన కోరారు. పార్టీలతో పాటు వ్యక్తిగత అభ్యర్థులచరిత్రను తెలుసుకొని ఓట్లు వేయాలని సిఎం కెసిఆర్ ప్రజలను కోరారు. సమఖ్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం పూర్తిగా వెనకబాటుకు గురైందని అయితే తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో 33 పార్టీలు మద్దతు ఇస్తే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్న సంగతి మరువరాదన్నారు. టిఆర్‌యస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరోసారి వచ్చేలా టిఆర్‌యస్‌కు ఓట్లువేసి గెలిపించాలని కోరారు. ఇక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థి శ్రీనివాస్‌గౌడ్

మిగతా 2లో



## మక్తల్ గడ్డపైన ఎగిరేది కాషాయ జెండానే

(మొదటి పేజీ తరువాయి)



కేసీఆర్‌కి ఈనాడు వందల కోట్లు ఎక్కడి నుండి వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు భారతీయ జనతా పార్టీ దేశంలోనే మొదట సారి బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన ఘనత కేవలం నరేంద్ర మోదీకే సాధ్యమైందని అన్నారు. మక్తల్ నియోజకవర్గం ప్రజలు ఒకసారి ఆలోచించి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిజెపి అధికారంలోకి వచ్చిన వెంబడే ఆత్మకూరును రెవెన్యూ డివిజన్ గా చేస్తామని అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు నాగరావు నామాజీ, ఊట్కూర్ భాస్కర్, కర్ని స్వామి, మున్సిపల్ చైర్మన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్, వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి, బిజెపి కౌన్సిలర్లు, మక్తల్ నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే.. అభివృద్ధి ఆగినట్లే

(మొదటి పేజీ తరువాయి)



గెలుస్తేనే పనులు జరుగుతాయని లేకుంటే అంతే సంగతులు అన్నారు. టిఆర్‌యస్ అభ్యర్థి మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు గతంలో ఎన్నడు లేని విధంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పర్చానని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు లేక కరువుతో అల్లాడుతూ ఇతర ప్రాంతాలకు కార్మికులు, కూలీలు వలస వేళ్ళేవారు అని, ఇక్కడ 15 రోజులకొక్కసారి త్రాగడానికి నీళ్ళు అందేవని అయితే తాను యంఎల్‌ఏగా, మంత్రిగా అయిన తరువాతే పై సమస్యలను అన్నింటిని పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూశానన్నారు. తన హయాంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని మరోసారి తనను ఆశీర్వదించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఎన్నికల ప్రచార సభలో టిఆర్‌యస్ నాయకులు పి. చంద్రశేఖర్, ఎర్ర శేఖర్, గోపాల్ యాదవ్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సస్య రక్షణ చర్యలతో అధిక దిగుబడి
## - మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి



**లింగాల, మేజర్‌న్యూస్:** పంటలకు సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడి సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన లింగాల శివారులో వేరుశనగ పంటలను పరిశీలించి తెగులు నివారణకు రైతులకు తగు సూచనలు చేశారు. ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులతోనే వేరుశనగ పంటలో తెగుళ్లతో పంటకు నష్టం ఉన్నందున సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పంటలకు సోకే తెగులు నివారణకు ఏఈఓలు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి ఇస్తున్న సూచనలను రైతులు పాటించాలని కోరారు.

## విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా బోధించాలి
## - జిల్లా విద్యాశాఖ అధికారి సిరాజుద్దీన్



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఉదండాపురం పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి సిరాజుద్దీన్ పాఠశాలను తనిఖీ చేశారు పాఠశాలలోనే రికార్డులను తరగతిగది రిజిస్టార్లను పరిశీలించి. ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్ విధానంలో బోధిస్తున్న విధానాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే ఎఫ్‌ఆర్‌ఎస్ ద్వారా హాజరు తీసుకోవాలని విద్యార్థుల హాజరు 100% పెంచాలని ఆదేశించారు కార్యక్రమంలో ఎంఈఓ రాజు ఎస్‌ఓ శాంతరాజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దారితప్పిన పోరు

(మొదటి పేజీ తరువాయి)



ప్రగతి భవన్‌లో కెసిఆర్ ముందు నాగం

సాధారణంగా చూస్తే పెద్ద తేడా ఏమీ కనిపించకపోవచ్చు. కానీ దారులు మార్చుతున్న నేతల తీరు ఒకటే అయినా వారి వారి మనస్థత్వం పోరాట పటిమ వ్యక్తిత్వంలో చాలా వ్యత్యాసం ఉందంటున్నారు. సాత్వికుడుగా ఎవ్వరితోనూ హార్ష్‌గా మాట్లాడటం దురుసుగా ప్రవర్తించే మనస్థత్వం కూచకుళ్లది కాకపోవడంతో ఎవరితోనూ పెద్దగా విమర్శలు ఉండవు. ఎక్కడైనా ఎవరితోనైనా ఇట్టే కల్సి పోయే చాన్స్ ఉంది. అదే నాగం తీరువేరు ఆయన ఎక్కడ ఉన్నా పోరాటం, ప్రతి అంశంపై పట్టు కల్గి వాగ్బాణాలు వదలడం, చట్టపరంగా ఎదుర్కోవడం లాంటి చర్యలతో డైనమిక్‌గా పేరుంది. గతంలోనూ తాను ఎన్‌టిఆర్‌తో విభేదించినా స్వతంత్రుడిగానే పోటీచేసి తన వ్యక్తిత్వాన్ని నికార్సుతనాన్ని రుజువుచేసుకున్నాడు. తెలంగాణాఅంశంపై చంద్రబాబుతో విబేధించి స్వత పార్టీ స్థాపించి స్వయంగా ప్రజల్లోకి వెల్లాడు. ఆతర్వాత రాజకీయంగా నిటారుగా నిలబడ్డాడు. అలాంటి నాగం జనార్ధన్‌రెడ్డి తాను తీవ్రంగా వ్యతిరేకిండమేగాక కేసులు సైతం వేసిన వ్యక్తులు, పార్టీలతో జతకట్టడం నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోనే గాకరాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మద్దతులు ,గెలుపు ఓటముల ఫలితాలగురించి పక్కన పెడితే విభిన్న మనస్థత్వం కల్గిన నాగం చేరికే ప్రస్తుతం ఇక్కడిరాజకీయంలో వాడి వేడి చర్చకు దారితీస్తున్నది.

***అత్యంత అవినీతి పరుడన్న కెసిఆర్ ఆత్మీయుడెలా అయ్యాడు?***

టిఆర్‌ఎస్ పాలన ప్రారంభమైననాటి నుండి తాను దారి తప్పేదాకా దేశంలోనే అత్యంత అవినీతి పరుడు కెసిఆర్ అంటూ నాగం జనార్ధన్‌రెడ్డి విమర్శలు చేస్తూ వచ్చాడు. మిగిలి పోయిన 10శాతం పనులు చేపట్టి కెఎల్ఐ పథకాన్ని వినియోగంలోకి తేవాలంటూ ఆందోళన చేశాడు నాగం. పాలమూరు లిఫ్ట్ బ్లాస్టింగ్‌లతో తన కలల పథకం అయిన కెఎల్‌ఐలిఫ్ట్ ధ్వంసం చేస్తున్నాడంటూ విమర్శలు చేశాడు. పాలమూరు రంగారెడ్డి పథకం మోటర్ల కొనుగోలులో వేల కోట్లు కమీషన్లు తిన్నాడంటూ సుప్రీం కోర్టులో కేసు వేశాడు.కాళేశ్వరం అన్నాడు కాగ్ నివేదిక అంటూ ప్రెస్‌మీట్‌లలో కెసిఆర్‌ను ఉతికి ఆరేశాడు. ప్రస్తుతం అది విచారణలో ఉంది. అలాంటిది ఈ ఎన్నికల్లో కెసిఆర్‌తో జతకడుతూ బిఆర్‌ఎస్‌లో చేరడం ఆయన మనస్థత్వం తెల్సిన ఏ ఒక్కరూ జీర్ణించుకోలేకపోయారు. ఇక నాగర్‌కర్నూల్ విషయానికి వస్తే నల్లమట్టి దోపిడీదారని ల్యాండ్, శ్యాండ్, మైనింగ్ మాఫియా అంటూ కలలో కలవరింపుల్లో సైతం దూషిస్తూ ,బట్టలు అమ్ముకునేటోడికి రాజకీయాలు ఏంతెల్సని రాజకీయ వ్యాపారం చేస్తున్నాడంటూ విమర్శించాడు.సూరత్‌నుండి కిలోల లెక్కన చీరలు తెచ్చి బతుకమ్మ చేనేత చీరలంటూ తెలంగాణాలో మహిళలను అవమానపర్చ డంలో ప్రధానపాత్ర పోషించడంటూ దుమారంరేపాడు. పోలీస్‌లతో గ్రామాల్లో అరాచకాలు సృష్టిస్తున్నాడంటూ నిత్యం ఆరోపిస్తూ చివరికి ఆయనముందే తన అనుచరుడిని బిఆర్‌ఎస్ పార్టీ నేతలు గొంతుపై కాలుపెట్టి తొక్కడమేగాక తిరిగి ఆయనపైనే ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించిన ప్రస్తుత బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేతో జతకట్టడం నాగం రాజకీయజీవితంలో చీకటిరోజా? మరోమలుపా అన్న చర్చ కొనసాగుతుంది.

**కేసుల మాటేంటి?..** ఉప్పు నిప్పులాఉండే నాగం జనార్ధన్ రెడ్డి, మర్రిజనార్ధన్ రెడ్డి, కెసిఆర్‌లు జతకట్టిన వేళ ప్రత్యర్థిగా ఉన్న దామోదర్‌రెడ్డి కుమారుడు రాజేష్‌రెడ్డి గెలుపు ఓటములపై ఒకవైపు రాజకీయ చర్చ జరుగుతుండగా మరోవైపు నాగం జనార్ధన్‌రెడ్డి కెసిఆర్, మర్రిజనార్ధన్ రెడ్డిలపై వేసిన కోర్టుకేసుల మాటేంటన్న ప్రశ్న ఉదయిస్తున్నది. గతంలో కొల్లాపూర్ నుండి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన హర్షవర్ధన్‌రెడ్డి పార్టీ ఫిరాయించగానే అప్పటివరకూ గ్రీన్‌ట్రిబ్యునల్‌లో వేసిన కేసును ఉపసంహరించుకోవడం జరిగింది.కేసు ఉపసంహరించుకున్నప్పుడు బీరంపై ఆర్థిక ప్రయోజనాల ఆరోపణలు వచ్చాయి. మరి ప్రస్తుతం అదే పార్టీలో ఉంటూ నాగం కేసులుఎలా కొనసాగిస్తాడన్న సందేహాలు వ్యక్త మవుతు న్నాయి. ముఖ్యంగా పాలమూరు మోటర్ల కొనుగోలులో వేలకోట్లరూపాయల కుంభకోణం జరిగిందంటూ నాగం సుప్రీంలో వేసిన కోర్టుకేసుతో మేగా కంపనీకి వేలాది కోట్లరూపాయల బిల్లులు నిలిపి వేసినట్లు తెలుస్తుంది. ఈక్రమంలో కెసిఆర్‌కు అత్యంత సన్నిహిత కాంట్రాక్టరయిన మెగా కృష్ణారెడ్డికి తీవ్ర కష్టం నష్టం కల్గించే కేసును ఎలా కొనసాగనిస్తారన్న సందేహాలు వ్యక్త మవుతున్నాయి. ఇదే క్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి గత ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారంటూ హైకోర్టులో నాగం వేసిన కేసు కొట్టివేయడంతో తిరిగిసుప్రీంలో అప్పీల్ చేశాడు ప్రస్తుత ఎన్నికల్లో ఒకే పార్టీలో ఒకే వేదికపై రాజేష్ రెడ్డిని ఓడించలన్న ఒకే లక్ష్యంతో ఉన్నప్పుడు కేసు ఎలా కొనసాగించగల్గుతాడు అన్న ప్రశ్న సర్వత్రా నెలకొంది. కేసులు కొనసాగిస్తూ పార్టీలో కల్సి ఉండగలడా? కేసులు ఉపసంహరిం చుకుంటే రాజీ పడ్డారంటూ ప్రస్తుతం వస్తున్న ఆర్థిక పరమైన లావాదేవీల ఆరోపణలు నిజంకావా? రాజీ పడితే ఇంతకాలం చేసిన అన్ని పోరాటాలు నీరుకారిపోవా? ఇవి అపవాదులకు ఇంతకాలం సంపాదించుకున్న విలువలు కల్గిన రాజకీయపేరుకు చరమగీతంపాడినట్లు కాదా అన్న చర్చకూడా కొనసాగుతుంది. ఎలాంటి రాజీలేకపోతే కేవలం రాజేష్ రెడ్డి ఒటమే లక్ష్యమయితే స్వతంత్ర అభ్యర్థిగా తన వారిని లేదానిలబడ్డవారిలో మరొకరికి మద్దతు పల్కి ఓట్లు చీల్చి తాను ఆశించిన ఫలితాలు పొందవచ్చుకదా అన్నచర్చకూడా కొనసాగుతుంది. అసలు దశాబ్దకాలంగా దూషిస్తూ కేసులు వేసిన వారితో కల్సి రాజకీయ ప్రత్యర్థి దామోదర్ రెడ్డి కుటుంభంపై చేస్తున్న పోరును నాగం, మర్రిల అనుచరులు ఏ విధంగాస్వీకరిస్తున్నట్లు ?సామాన్య ప్రజలు వీరి కలయికను ఏరకంగా భావించి మద్దతు పల్కుతారు అన్న ప్రశ్నలు కూడారాజకీయవర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేకెత్తిస్తున్నది.

## కెసిఆర్ మోదీ ఓవైసీ ముగ్గురు తోడు దొంగలే

(మొదటి పేజీ తరువాయి)



ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున్ నల్గొండ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సినీ నటి విజయశాంతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్గే మాట్లాడుతూ దేశంలో ఉన్న మూడు పత్రికల సుమారు రూ. 780 కోట్ల ఆస్తులను బిజెపి ప్రభుత్వం జప్తు చేసిందన్నారు నిరుపేదలను ఆదుకోవడంలో అటు కేంద్రంలో బిజెపి తెలంగాణలో బిఆర్‌ఎస్ నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. కెసిఆర్ ఇందిరా గాంధీని విమర్శించే ముందు నీ స్థాయి ఏదో నీవు ఎక్కడ ఉండేవాడివో ఒక్కసారి ఆలోచించుకోవాలని నీవు ఫామ్ హౌస్ లో కూర్చుని పరిపాలన చేస్తున్నావని ఇందిరా గాంధీ దేశ ప్రజల గుండెల్లో నిలిచి పోయిందన్నారు. 2017 లో ఇచ్చిన నీ హామీలు ఏమయ్యాయి అని ఏ ఒక్కటి పూర్తి చేయలేదని కెసిఆర్ ఇచ్చిన హామీలపై మల్లికార్జున్ కార్గి మండిపడ్డాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అప్పట్లోనే ఎంపీగా ఉన్న విజయశాంతి ఢిల్లీలో పార్లమెంట్లో సభ జరిగినప్పుడు తెలంగాణ కోసం స్పీకర్ పోడియం లోకి వెళ్లి 4, 5 గంటలు కొట్లాడిందని అన్నారు. ఆ సమయంలో నువ్వు ఎక్కడున్నావ్ కేసీఆర్ నీ కొడుకు కూతురు అల్లుడు దోచుకోవడానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఎంచుకున్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే మా బతుకులు బాగుపడతాయి అన్న తెలంగాణ ప్రజల ఆస్తులను నీ కుటుంబం లక్షల కోట్లు దోచేసిందని అన్నారు. ప్రస్తుత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తక్షణమే ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేస్తామని మల్లికార్జున్ కార్ గే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ గెలుస్తుందో అదే పార్టీ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో గెలుస్తుందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలలో దొర దొర కుటుంబం పారిపోవడం ఖాయమని తెలుగు సినీనటి విజయశాంతి అన్నారు. తెలంగాణ ప్రజలపై కేసీఆర్ దండయాత్ర జరిపాడు అని ఎస్సీ ఎస్టీ భూములపై దండయాత్ర చేశాడని ఇసుక ఇసుక మాఫియాకు అడ్డగా లక్షల కోట్లను కొండ ప్రాంతాలలోని భూములను కబ్జ చేసిన ఘనత కేసీఆర్ దే అన్నారు. 317 జీవో తెచ్చి వారిపై దండయాత్ర చేశాడని మందు గంజాయి రాష్ట్రంలో విచ్చలవిడిగా అమలు చేసి ప్రజల జీవితాలు నాశనం చేస్తున్నాడని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగస్తులు యువతపై దండయాత్ర చేసి కేసీఆర్ వారిని మోసం చేశాడని అన్నారు. కాలేశ్వరం పేరుతో లక్షల కోట్లు సంపాదించిన ఘనత కెసిఆర్ దేనని కాలేశ్వరం అదే కాటేశ్వరంగా కెసిఆర్ కు అవుతుందని మండి పడటం జరిగింది. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్‌ఎస్ 420 దొంగలతో ప్రజలు మరోసారి చేతులు కలపవద్దని కెసిఆర్ ను ఈ ఎన్నికలలో తరిమి కొట్టాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అల్లంపూర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ మాట్లాడుతూ అల్లంపూర్ లో రాష్ట్రంలో ఓటర్లు మరోసారి తప్పుడు నిర్ణయం తీసుకుంటే ఐదు సంవత్సరాలు అభివృద్ధిలో వెనుకబడి పోతుందని అన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబ పాలన వల్ల రాష్ట్రం సర్వనాశనమైందని అల్లంపూర్ తుమ్మెళ్ళ ప్రాజెక్టును తీసుకొచ్చిన ఘనత సంపత్ కుమార్ దేనని నియోజకవర్గ రైతులు గుర్తు పెట్టుకోవాలని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు అవుతుందని 9 సంవత్సరాలు ప్రజలు కేసీఆర్ వల్ల ఆవసలు పడ్డారని తెలిపారు. ఆనాటి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ దుర్మార్గపు పాలన పోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే తుమ్మెళ్ళ ప్రాజెక్టు కింద నిర్మించాల్సిన మల్లమ్మ కుంట వల్లూరు జూలకల్లు లిఫ్టులను మొదటి బడ్జెట్లోనే నిధులు మంజూరు చేయించి సంవత్సరం లోపు పూర్తి చేయిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రెటరీ చిన్నారెడ్డి మాజీ ఎంపీ మల్లు రవి మంద జగనాదం కర్ణాటక ఎమ్మెల్యే రఘుమూర్తి మంద శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి సమక్షంలో మండల కేంద్రానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలలోని నాయకులు కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అడ్డాకుల సర్పంచ్ మంజుల, వేగనాథ్, ప్రేమ్ కుమార్, ఉమాపతి, శ్రీను, షేబాజ్, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, దేవరకద్ర నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, మండల అధ్యక్షులు తోట శ్రీహరి, మాజీ మండలాధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు రాములు, బాలయ్య ఆజం, నాయకులు వార్డు సభ్యులు సుధాకర్ రెడ్డి, సాయి రెడ్డి, పట్టణ అధ్యక్షులు పరశురాములు, ఖాజా మొయినుద్దీన్, ఎరుకలి ఆంజనేయులు, దశరథ రెడ్డి, రవీందర్ రెడ్డి, నవీన్ చారి, శరత్ కుమార్ రెడ్డి, బందీశ్వర్, నిరంజన్ గోరి, రవి, ప్రేమ్, మోహన్, పాల్గొన్నారు.

## అభ్యర్థుల ప్రచార లెక్కలను తప్పనిసరిగా నమోదు చేయండి

### - ఎన్నికల వ్యయపరిశీలకులు భేరా రామ్ చౌదరి



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల వ్యయపరిశీలకులు భేరా రామ చౌదరి బుధవారం అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ప్రచారాల కోసం వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం కోసం చేసే ఖర్చుల వివరాలను పక్కగా వెల్లడించాలని సూచించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి, డిపిఆర్ఓ సీతారాం, ఎన్నికల వ్యయ పర్యవేక్షకులు శ్రీనివాస్ బాబు రాజశేఖర్ మన్సూర్ తదితరులు ఉన్నారు.

## టిఎమ్ఆర్‌పిఎస్ బిఆర్ఎస్‌కే మద్దతు



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడుకే టీఎంఆర్పిఎస్ మద్దతు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ నాయకుడు బల్గేర ఉషన్ మాదిగ తెలిపారు. బుధవారం రోజు మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలో టిఎమ్ఆర్పిఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి బలపరిచిన అల్లంపూర్ బీహెర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయయుడి గెలుపు కొరకు నియోజకవర్గంలోని ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకుల ఓటర్లను టిఆర్ఎస్ అభ్యర్థికి వేయిస్తామని అన్నారు ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ ఓటరు విజయుడు గెలుపు కొరకు తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు .ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు రెడ్డి పోగు ప్రేమ్ దాస్ మాదిగ మల్లెపూవు లక్ష్మణ్ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి విక్రమ్ సేనా రెడ్డి కాంతారెడ్డి నరేందర్ రెడ్డి మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థి అదృశ్యం



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి గురుకుల పాఠశాలలో బైపిసి ఫస్టియర్ చదువుతున్న నాగర్ కర్నూల్ కి చెందిన వెంకటేష్ మంగళవారం రాత్రి నుండి కనపడకుండా పోవడంతో బుధవారం తండ్రి రాములు ఫిర్యాదు మేరకు ఇటికల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు చూసి బిజెపిని గెలిపించండి

### - అల్లంపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పథకాలు చూసి ఓటు వేయాలని అల్లంపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్ అన్నారు. బుధవారం అలంపూర్ పట్టణ కేంద్రంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి నాయకులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు మున్సిపాలిటీలకు లక్షల కోట్లు నిధులను ఇస్తుందని వాటి ద్వారానే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా కేంద్రం ఇచ్చే నిధులతో రోడ్లు గ్రామాలలో వీధిలైట్లు పరిశుభ్రత అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలు నేడు అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం నిధులతో ముందుకు వెళ్తున్నాయని తెలిపారు. అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి పుణ్యక్షేత్రమైన అలంపూర్ లోని 23 కోట్లతో ప్రసాద్ స్కీం కింద ఇక్కడికి వచ్చే యాత్రికులకు విశ్రాంతి గదులు భోజన వసతి అద్దె భవనాలు తదితర పనులను వివిధ దూర ప్రాంతాల నుంచి భక్తులకు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అల్లంపూర్ ప్రజలు ఒక్కసారి ఆలోచించి మరోసారి టిఆర్ఎస్ పార్టీ చేసే మోసాలను నమ్మకుండా బిజెపికి ఒకసారి అవకాశం ఇస్తే అల్లంపూర్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి సన్నిధికి ఆర్టీసీ బస్సులు లేకపోవడం చాలా దురదృష్టకమని అన్నారు అల్లంపూర్ చౌరస్తా నుండి అల్లంపూర్ వరకు అలంపూర్లో మండలంలోని గ్రామాలకు బస్సులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని ప్రజలందరూ ఒకసారి ఆలోచించి బిజెపి పార్టీకి ఒకసారి అవకాశం ఇచ్చి అభివృద్ధిని చేసుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీధర్ మల్లయ్య నరేష్ తదితరులు ఉన్నారు.

## అధికారంలోకి రాగానే లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం : హర్షవర్ధన్ రెడ్డి



**మూసాపేట్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జనవరి 30 నాటికి లక్ష ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుట్టనుందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాలి హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు బుధవారము మూసాపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల నాయకులతో కలిసి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నిధులు ,నీళ్లు, నియమాకుల కోసం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో నిరుద్యోగులు పోరాటాలు చేశారని తెలంగాణ వచ్చాక పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం 30 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేయడం జరిగిందని అందులో కెసిఆర్ సెక్యూరిటీ కోసం పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయచాడని ఆయన ఆరోపించారు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య రంగంలో నియామకాలు జరగలేదని ఆయన ఆవేదన చెందారు కాంగ్రెస్ పార్టీ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 7 లక్షల 70 వేలు ఉద్యోగాలు అన్ని శాఖల్లో నింపడం జరిగిందని ఆయన తెలిపారు టిఆర్ఎస్ పదేళ్ల కాలంలో నిరుద్యోగుల నష్టాన్ని గమనించిందని ఈసారి అధికారం రాగానే జనవరి 30 నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీకి శ్రీకారం చుట్ట బోతుందని అందులో 42,000 ఉపాధ్యాయ పోస్టులు 58000 ఇతర శాఖలో భర్తీ చేయబోతుందని ఆయన తెలిపారు వచ్చే సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ 11 నెలల కాలంలో మరో లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్ యువనుందని ఆయన తెలిపారు తెలంగాణలో ప్రస్తుతం ప్రస్తుతం లక్ష 90 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు రాబోయే ఐదేళ్ల కాలంలో నాలుగు లక్షల ఉద్యోగాలు నింపే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తుందని ఆయన తెలిపారు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే అనే ఉద్యోగాన్ని రెన్యువల్ చేసుకోవడం తప్ప నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఆయన ఎదవ చేశారు ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో నిరుద్యోగులు జిఎంఆర్ ను అఖండ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గం లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తాడని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి శేఖర్ పోల్కంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యాదయ్య, నాయకులు ఎన్ తిరుపతయ్య గౌడ్ రాము లు యాదవ్ శ్రీనివాస్ శర్మ, ఖలీల్ ,సంపత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## గౌడ సమ్మేళనంలో గౌడ బిడ్డపై విమర్శలా ?

### - బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచాల యుగంధర్ గౌడ్



**కొత్తకోట మేజర్ న్యూస్ :** గౌడ సమ్మేళనంలో గౌడ బిడ్డపై విమర్శలా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరునికి ఓటు పై హక్కు ఉందని, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బి పి ఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన గౌడ సమ్మేళనంలో బి ఆర్ఎస్ పార్టీకి చెందిన దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి గౌడ కులస్తులచే ప్రమాణం చేయించుకోవడంఎంతవరకు సమంజసమని, దీనిపై ఎలక్షన్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. బుధవారం కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ పదేళ్లుగా నియోజకవర్గంలోని ఇసుక ,మట్టిని దొంగిలించి కోట్లాది రూపాయలు సంపాదించిన అత్యంత అవినీతిపరుడు బీసీ సర్పంచులను, జర్నలిస్టులను, మహిళలను కించపరుస్తూ, దుర్భాషలాడిన టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి నీతులు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో బిపిఆర్ గార్డెన్ లో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం పెట్టి గౌడ బిడ్డ ల ఇజ్జత్ తీసిన కుల ద్రోహులని అన్నారు.అవినీతి అసమార్థత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నీ ఎన్నికల్లో ఓడించి గద్దె దింపి అన్న సాగర్ కు సాగానంపాలని, తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నియోజకవర్గం అభివృద్ధి చేయడంలో విఫలమైన ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో ఇసుక దోపిడి కాంట్రాక్టుల కమిషన్ కొరకు కక్కుతి పడ్డ రే తప్ప నియోజకవర్గంలో ఒక్క డిగ్రీ కళాశాల 100 పడకల ఆసుపత్రి కి నోచుకోక పోవడం సిగ్గు చేటాని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం పట్టం కట్టిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అవినీతి ఎమ్మెల్యేగా పేరు పడ్డారని దేవరకద్ర నియోజకవర్గం లో అభివృద్ధి చేయడంలో ఇసుక మట్టి దోచుకున్నారే తప్ప నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదని అన్నారు నియోజకవర్గంలో తన చేసిన అభివృద్ధి చెక్ డ్యాములు నిర్మాణం చేపట్టానని గప్పాలు చెప్పుకుంటున్నాడని దాని పేరుతో ఇసుక మాఫియా కు పాల్పడ్డారని నియోజకవర్గంలో ఒక్క డిగ్రీ కాలేజీ వంద పడకల ఆసుపత్రి కావాలని బీసీ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా విద్య వైద్యం అందించాలని పాదయాత్ర చేపడితే ఎన్నికల ముందు ప్రజలను మోసం చేయడానికి తూతూ మంత్రంగా రాష్ట్ర ఆర్థిక , వైద్య శాఖ మంత్రి హరీష్ రావును పిలిపించి కొత్తకోటకు 30 పడకలు దేవరకద్ర నియోజకవర్గ నికి 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయించామని శిలాఫలకలను ప్రారంభించారని అన్నారు. 44వ జాతీయ రహదారి పై గల కొత్తకోట మున్సిపాలిటీ 100 పడకల ఆసుపత్రికి నోచుకోకపోవడం చాలా బాధాకరమని, మదనాపురం మండలంలోని ఉ క చెట్టు వాగు లో పడి ప్రాణాలు కోల్పోయిన నేటికీ బ్రిడ్జి నిర్మాణం పనులు అసంపూర్తిగా మిగిలాయని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, సాది ముబారక్, రైతు బీమా, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాలను ప్రభుత్వమే ఇస్తున్న తానే ఇస్తున్నట్లు ప్రజలను మోసగిస్తున్నాడని నియోజకవర్గని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని అన్నారు. ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని ఓడించి అన్న సాగర్ కు పంపించి దేవరకద్రలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేవేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అక్కల మహాదేవన్ గౌడ్, బీసుపల్లి యాదవ్, అప్పరాల మాజీ సర్పంచ్ మాసన్న, బీసీ జేఏసీ సంఘం నాయకులు అంజన్న యాదవ్, శంకర్ ,రవి, మహేందర్ నాయుడు, శంకర్ గౌడ్ గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆకస్మికంగా తనిఖీ

### - జిల్లా ఇమ్మునైజేషన్ అదికారి డా.రవి నాయక్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవి నాయక్ వ్యాక్సిన్ రికార్డులను, ఐ.ఎల్.ఆర్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ రొటీన్ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో బాగంగా ప్రతి బుధవారం వాక్సినేషన్ కార్యక్రమాన్ని వంద శాతం అమలుకు కృషి చేయాలని, డ్యూడేట్ ప్రకారం లబ్దిదారులకి ముందే సమాచారం అందించి వంద శాతం వాక్సినేషన్ చేయాలని వారి వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో మన జిల్లా వాక్సినేషన్ లో ముందంజలో ఉందని, ఏమాత్రం నిర్లక్ష్యం లేకుండా మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అనంతరం పెద్ద ముద్దునూరు సభ్ సెంటర్ నీ తనిఖీ చేసి గ్రామములోని ఇంటి ఇంటికి తిరిగి వాక్సిన్ అందిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డా. నారాయణ స్వామి, ఎమ్.పి.ఎచ్. ఓ. విద్యాసాగర్, వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, కేశవులు, సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ముమ్మరంగా ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల పై గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు, బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజల బతుకులు మారుతాయన్నారు, కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ గోరెటి శ్రీనివాసులు, ఎజాస్, మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, మక్బూల్, దామోదర్ రెడ్డి, పర్షపాకుల శేఖర్, ఆరిఫ్, ఫిరోజ్, సైదులు, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## పట్టణంలో గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని 13వ, 22వ వార్డులలో పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్ బోజి రెడ్డి గడపగడపకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచార నిర్వహించారు, కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు, బిఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని వారు వివరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్ గౌడ్, సతీష్ రెడ్డి, రుక్నోదిన్ మల్లయ్య, శ్రీను వాసులు, యాదయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తుంది

### - మున్సిపల్ చైర్మన్ సుకేషిని విశ్వేశ్వర్



**కొత్తకోట మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ ఎస్ పార్టీ పనిచేస్తుందని కొత్తకోట మున్సిపల్ చైర్మన్ సుకేషిని విశ్వేశ్వర్ అన్నారు. బుధవారం కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని నాలుగో వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంలో మున్సిపల్ చైర్మన్ సుకేషిని విశ్వేశ్వర్ మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, దేవరకద్ర నియోజకవర్గంలో ఏ మండలానికి వెళ్లిన ఏ గ్రామానికి వెళ్లిన, ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం మరింత అభివృద్ధి బాటలో నడవాలంటే, ప్రతి ఒక్కరూ రేపు జరగబోయే 30వ తారీఖున ఎలక్షన్లలో కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్, కొత్తకోట మున్సిపల్ టౌన్ మాజీ వార్డ్ నెంబర్ పద్మా వెంకటేష్, గంగు మాధవరెడ్డి, రవీందర్ రెడ్డి, చిర్ల అరుణ్, కొండన్న, కే.వెంకటేశు, నరేష్, ఎం.సురేష్, జమ్ములు, సావిత్రమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించుటకు ఏర్పాటు చేయాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** నవంబర్ 30న జరిగే ఎన్నికలకు వనపర్తిలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం ఉదయం కేంద్ర ఎన్నికల డిప్యూటీ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణలోని జిల్లా ఎనికల అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఇప్పటి వరకు చేపట్టిన చర్యల పై వివరాలు సేకరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ వివరిస్తూ ఇప్పటి వరకు వనపర్తి లో 43334 ఎపిక్ కార్డులు పోస్ట్ ద్వారా పంచడం జరిగిందని 5056 కొత్త ఎపిక్ కార్డులు ప్రింటింగ్ కు ఇవ్వడం జరిగిందని ప్రింటింగ్ నుండి వచ్చిన వెంటనే వాటిని సైతం ఓటర్లకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో హెూమ్ ఓటింగ్ ప్రారంభమయ్యిందని తెలిపారు. ఫారం 12 ద్వారా దరఖాస్తులు వచ్చాయని పోలింగ్ సిబ్బంది, ఆబ్సెంట్ ఓటర్లకు పోలింగ్ ఫెసిలిటేశన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ వేయించడం జరుగుతుందన్నారు. జిల్లాలో వంద శాతం ఓటర్లు ఇన్ఫర్మేషన్ స్లీప్ లను పంచడం జరుగుతుందన్నారు. నవంబర్ 26 లోపల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 23, 24 తేదీల్ల వనపర్తి నియోజకవర్గంలో కమిషనింగ్ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగిందని, మరోదఫా శిక్షణ సైతం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈవియం రెండవ ర్యాండమైజేషన్ అబ్జర్వర్లు పొలిటికల్ పార్టీ అభ్యర్థుల సమక్షంలో పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ.వి.యం. డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ కేంద్రాలను ఎన్నికల నిబంధనల మేరకు సిద్ధం చేసి అనుమతి సైతం పొందటం జరిగిందన్నారు. నవంబర్ 30న వనపర్తి నియోజకవర్గంలో పకడ్బందీగా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, అధికారులు తదితరులు వి.సి. లో పాల్గొన్నారు.

# పదేళ్ళ పాటు ఎలినా బీఆర్ ఎస్ మోసాన్ని ప్రజలు గుర్తించారు

## - కిసాన్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** పదేళ్ళ పాలనలో ఏం సాధించారని బీఆర్ ఎస్ కు ఓటెయ్యాలని, పదేళ్ళ పాటు ఎలినా బీఆర్ ఎస్ మోసాన్ని ప్రజలు గుర్తించారని, రైతులకు రుణమాఫీ సరిగా లేదు కౌలు రైతుల పట్టింపే లేదని కిసాన్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన లో ఆవేదన వ్యక్తంచేశారు. ఈసందర్భంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అంతమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేస్తేనే కదా తెలంగాణ వచ్చిందని, మరి ఇన్నేళ్లల్లో ఎప్పుడైనా ఆ అమరులను తలుచుకున్నవా, వాళ్ల కుటుంబాల గోస తెలుసుకున్నవాని, అమరవీరుల సమాధులపై పునాదులు కట్టుకుని నిర్మించుకున్న ప్రగతి ఇదేనా పందేళ్ల పాలనలో ఏం ఒరగబెట్టావని ఈ ఎన్నికలలో ఓట్లు అడుగుతున్నారాని అన్నారు. తెలంగాణ వస్తే తమ జీవితాలు బాగుపడతాయని, తమ కుటుంబాలు సంతోషంగా ఉంటాయని ఉద్యమంలో ముందుకురికిన నిరుద్యోగ యువత బతుకులు ఎట్లున్నయో చూసినవా, ఎన్నో పోస్టులకు ఏళ్లుగా నోటిఫికేషన్లు ఇవ్వకపోతే, పెట్టిన పోటీ పరీక్షల పేపర్లు లీక్ చేస్తే చేసేది లేక నువ్వంటున్న ఈ బంగారు తెలంగాణలో ఎంతమంది యువతీయువకులు ఉసురు తీసుకున్నరో తెలియదాని, పందేళ్ల కాలంలో ఇస్తానన్న పోస్టులు ఎన్ని ఇచ్చిన నోటిఫికేషన్లు ఎన్ని నెలకు రూ.మూడువేల నిరుద్యోగ భృతి ఇస్తానని నువ్వే చెప్పినవ్ ఎక్కడిచ్చినవని, ఉద్యోగం లేక, నిరుద్యోగ భృతి రాక ఉన్నత చదువులు చదివిన యువత ఉపాధి పనులు చేసుకునే పరిస్థితికి తెచ్చినవని అన్నారు.రాష్ట్రంలో ఒక్క రైతుబంధు పేరు చెప్పి రైతన్నను ముప్పతిప్పలు పెడుతున్నరు. అకాల వర్షాలతో వరి, మామిడి, మొక్కజొన్న కలిపి ఐదు లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగింది. ఎకరానికి 10వేల నష్టపరిహారం ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రకటించిండు, ఇప్పటివరకు పైసలివ్వడం గాని, నష్టపరిహారం లెక్కలు కూడా తేల్చలేదు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫసల్ బీమా పథకాన్నీ అమలుచేయడం లేదు. రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలూ ఇవ్వడం లేదని అన్నారు. రైతులకు యూరియాపై కేంద్రం ఇచ్చే సబ్సిడీ మినహా తెలంగాణలో సబ్సిడీలన్నీ ఎత్తేశారని, రాష్ట్రం సీడ్ బౌల్ ఆఫ్ ది నేషన్‌గా ఆవిర్భవించిందని కేసీఆర్ ప్రభుత్వం గొప్పలు చెబుతోందని, రైతాంగానికి సబ్సిడీపై విత్తనాలు ఇవ్వడం లేదని అన్నారు.ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ తమ సర్కారు డబ్బాకొట్టుకోవడమే తప్ప రాష్ట్ర ప్రజలకు, ఈ రాష్ట్రాన్ని సాధించిపెట్టిన అమరులు, ఉద్యమకారులకు గర్వకారణం ఏమున్నదని, రైతులకు రుణమాఫీ సరిగా లేదు. కౌలు రైతుల పట్టింపే లేదు. దళితులకు మూడెకరాలు ఇవ్వలేదు, ఆసరా పెన్షన్లకూ కొర్రీలు పెడుతున్నరు కుటుంబంలో ఒకరికే పెన్షన్ అని చెప్పే కేసీఆర్, తన కుటుంబంలో మాత్రం ఐదుగురికి పదవులు ఎట్లా తీసుకున్నడని, దళితబంధు పేరు చెప్పి అధికార ప్రజాప్రతినిధులు, నాయకులు రాబందుల్లా దోచుకుంటున్నరని, నచ్చినవారికే పథకం అమలు చేస్తున్నరని నిరుద్యోగులను ఎలాగూ పట్టించుకోని సర్కారు ఇక విద్యార్థుల గురించైనా ఆలోచిస్తుందా అంటే అదీ కనిపించదు. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ఇవ్వలేదని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సరైన చదువు, సౌకర్యాలు లేవు. కార్పొరేషన్ల పరిస్థితి మరీ దారుణం. ఏళ్లకేళ్లుగా నిధులు ఇవ్వ లేదని, ఉద్యోగాలు ఇవ్వనప్పుడు కనీసం స్వయం ఉపాధికైనా రుణాలు ఇవ్వాలని యువత ప్రాధేయపడుతున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు.

# ముదిరాజ్ బంధుమిత్రుల ఆత్మీయ సమావేశం కాదు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

## - అబ్దుల్ కలాం ఫౌండేషన్ సింగోటం రామన్న



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్ :** కొల్లాపూర్ మత్స్యకార తెలుగు గంగపుత్ర ముదిరాజ్ బంధుమిత్రుల ఆత్మీయ సమావేశం కాదు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం అంటున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్ సింగోటం రామన్న. కొల్లాపూర్ పట్టణంలోని మహబూ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కొల్లాపూర్ మత్స్యకార తెలుగు గంగపుత్ర ముదిరాజ్ బంధుమిత్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా పగిడాల శ్రీనివాస్, అబ్దుల్ కలాం ఫౌండేషన్ సింగోటం రామన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగోటం రామన్న మాట్లాడుతూ ఇంతకుముందు ముదిరాజ్ సమావేశానికి ఎలక్షన్ కోడ్ వచ్చిందని పర్మిషన్ ఇవ్వలే కానీ ఇప్పుడు నవంబర్ 21 ఎలక్షన్ కోడ్ సందర్భంలో ఎలా పర్మిషన్ వచ్చిందని ప్రశ్నించారు. ముదిరాజు ఆత్మీయుల సమావేశాని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంగా మార్చారని కోప్పడారు. మత్స్యకారుల సోదరుల కోసం నేను ఏ పార్టీలో ఉన్న వస్తానని, ఇంతకుముందు కూడా ముదిరాజ్ సోదరుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. కానీ ఇప్పుడు నిర్వహించే సమావేశం ముదిరాజ్ బంధుమిత్రుల ఆత్మీయ సమావేశం కాదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం ఈ సమావేశం నిర్వహించారని అన్నారు. ఇలాంటి మోసపూరితమైన సమావేశంలో నేను ఉండబోనాన్ని ముదిరాజ్ సోదరులకు చెప్పి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పగిడాల శ్రీనివాస్ తో పాటు మత్స్యకార సోదరులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు బీమా తరహా ఇంటింటికి కేసీఆర్ భిమా : టిడిపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని వెంకటగిరి ,వెంకంపల్లి, రేకులంపల్లి, పేరుర్,గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని, నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశమని, మీరంతా కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని, మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధిమా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఆల. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.ప్రచారంలో భాగంగా పేరూర్ టిడిపి పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కేశవులు, కృష్ణ, వారి అనుచరులు దేవరకద్ర అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు, విజయ్ వైదేహి,స్వామీ, రాజోలి సర్పంచ్ కృష్ణవేణి రామకృష్ణ, పుట్టపల్లి సర్పంచ్ శ్రీనివాస్ రావు,శివరాజ్ మరియు వెంకటగిరి, వెంకంపల్లి, పేరూరు, రాజోలి,గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డికి మద్దతుగా నాగవరంలో ఎన్నికల ప్రచారం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి మునిసిపల్ పరిధిలోని నాగవరం(10 వ వార్డు)లో బుదవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి కి మద్దతు గా ఆయన సతీమణి శారదారెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. నాగవరంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల,కార్యకర్తలతో ఆమే ఇంటింటీ ప్రచారం చేశారు.ఆమే ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చింది. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ స్కీములను కాలనీవాసులకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈఎన్నికల ప్రచారంలో కార్యక్రమంలో కౌన్సిలర్ జయసుధ, మధుసూదన్ గౌడ్, నాగేష్, ఉమేష్, ఖదీర్, భాస్కర్ రెడ్డి, శివ, గోపాల్, బాలరాజు, చిన్న రాములు, చందు మేస్త్రి, బాల్ రాజ్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో దొంతికుంటతండా

### - మంత్రి కూతుర్లు డాక్టర్ ప్రత్యుష, తేజశ్వని



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తండాలో అన్ని వసతులు కల్పించి అభివృద్ధి పథంలో దొంతికుంట తండా ముందుకు సాగుతుందని మంత్రి కూతుర్లు డాక్టర్ ప్రత్యుష, తేజశ్వని అన్నారు. బుధవారం ఖిల్లా ఘనపురం మండలం దొంతికుంట తండాలో వారు స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ 8 కోట్ల 75 లక్షలతో పి ఆర్ రోడ్డు నుండి కుంట ముందరి తండా వరకు, రూ 1 కోటి 66 లక్షలతో 33 మంది రెండు పడకల గదులు, రూ 5లక్షలతో కామన్ హాల్ నిర్మాణం, రూ 2 కోట్ల తో హైమాస్ లైట్లు, రూ 51 లక్షలతో 14 సిసి రోడ్లను నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులను మంత్రి నిరంజన్ రెడ్డి చేసి మీ ముందు పెట్టారని వారు వివరించారు. ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పిన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో చెక్ పోస్టుల వద్ద కేంద్ర, రాష్ట్ర బలగాలతో భారీగా వాహనాల తనిఖీలు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో 2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో ఎలెక్షన్ కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన 06 చెక్ పోస్టులను, (01) ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్ మరియు (05) ఇంటర్‌డిస్ట్రిక్ట్ చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాలను 24ఐ7 వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయడం జరుగుతుంది, దీనిలో బాగంగా నాగర్ కుర్నూల్ జిల్లాలో చెక్ పోస్ట్ ల వద్ద కేంద్ర బలగాలతో వాహనాలను పకడ్బందీ గా తనిఖీ చేస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లాలో చారకొండ, కల్వకుర్తి, పెద్ద కొత్తపల్లి, పోలీసులు మరియు వారి యొక్క పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లయింగ్ స్క్వాడ్ మద్యం పట్టివేత



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుల ఫ్లయింగ్ స్క్వాడ్ కిరాణం షాప్ లో తనిఖీ చేసి 39 క్వార్టర్లు మద్యం బాటిల్ పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి మంగళవారం అర్ధరాత్రి దాదాపు 12 గంటల సమయంలో గ్రామానికి చెందిన మున్నూరు బాల స్వామి కిరాణా షాపులో మద్యం ఉన్నదని సమాచారం మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్చార్జి ఆఫీసర్ మద్దిలేటి తనిఖీ నిర్వహించగా 39 క్వార్టర్లు వీటి రూపాయలు 7700 విలువ గల మద్యం లభించిందని మద్దిలేటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం

### - కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలు నమ్మి ఆగం కావొద్దు - బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని యంగంపల్లి, జిల్లెల్ల, మార్చాలా, కుర్మిద్ద, జీడిపల్లి, వెంకటాపూర్, వెంకటాపూర్ తండా, ఎల్లికట్ట, తోటపల్లి, బెక్కర, వేపూరు, సుద్దకల్ గ్రామాలలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచార నిర్వహించారు, ఆయా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు ఘన స్వాగతం పలికారు, అదేవిధంగా జిల్లెల్ల గ్రామ సర్పంచి ఎముక జంగయ్య, ఎంపిటిసి శోభ శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు, ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలుకారు, మార్చాల గ్రామంలో నాయకులు దేశం పుల్లారెడ్డి, వట్టపు బాలయ్య, వెంకట్ రెడ్డి, చంటి, వట్టెపు కిషోర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు భారీ సంఖ్యలో మహిళలు ఘనస్వాగతం పలికారు, జీడిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కల్పన కృష్ణయ్య, ఉప సర్పంచ్ కాజా, కో ఆప్షన్ నెంబర్ రుక్మద్దీన్, ఎంపీటీసీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మహిళలు గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు, అదేవిధంగా వేపూరు గ్రామంలో వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, సర్పంచ్ కొండూరు మాధవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఆయా గ్రామాలను ఉద్దేశించి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు, 70 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు చేసిందేమీ లేదని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందుతుందన్నారు, పూటకో పార్టీ మారే వాళ్ళని నమ్మొద్దని బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు, రాష్ట్రంలో వంద సీట్లకు పైగా బిఆర్ఎస్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు, ఐదేళ్లకోసారి కనిపించే కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు చూస్తున్నారని కాంగ్రెస్, బిజెపి మాటలు నమ్మే స్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు, తోడేలు, గుంతనక్కన మాటలు నమ్మొద్దని ఈనెల 30 వ తేదీన కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా ఎల్లికట్ట గ్రామాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎముక జంగయ్య, ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు, ఎంపీటీసీ శోభ శేఖర్ రెడ్డి, పాండు గౌడు, మార్చల సీనియర్ నాయకులు దేశం పుల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, వట్టెపు బాలయ్య, వట్టెపు కిషోర్, చంటి, కురుమిద్ద భాస్కర్, జీడిపల్లి సర్పంచ్ కల్పన కృష్ణయ్య, ఎంపిటిసి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ కాజా, రుక్మద్దీన్, తోటపల్లి ఎంపిటిసి రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గోవర్ధన్, వేపూరు సర్పంచి మాధవి తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, ఎంపీపీ మనోహర చెన్నకేశవ, మున్సిపల్ చైర్మన్ సత్యం, తలకొండపల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, ఖడ్తల్ జెడ్పిటిసి దశరథం నాయక్, ఆమనగల్ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గంప వెంకటేష్, దార మోని గణేష్, ముకరాల సర్పంచ్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారంలో మేఘారెడ్డి



**పెబ్బేర్ మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి బుధవారం పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మొదటగా తోమాలపల్లి నుంచి తన ప్రచారాన్ని ప్రారంభించి వై శాఖపురం కొన్నూర్,రాపురం, పాతపల్లి, తిప్పాయిపల్లి, అయ్యవారిపల్లి కంచిరావుపల్లి, తండాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న మేఘారెడ్డికి గ్రామస్తులు మహిళలు పెద్దలు యువకులు డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చి నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతిపక్ష నేత %దీ=ా% నాయకుడు తనకు ఎందులోనూ సమఉజ్జి కాదని తాను 10 సంవత్సరాలు సర్పంచ్ గాను మరో ఐదేళ్లు ఎంపీపీగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నానని గత 30 ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్నానని సర్పంచ్ వార్డ్ మెంబర్ గెలవని నాయకులు తెలంగాణ ఉద్యమం ముసుగులో ఎమ్మెల్యేగా గెలిచి నేడు మిడిసి పడడం సరికాదన్నారు. చార్జీలకు లేక ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే వ్యక్తులకు నే కోట్ల రూపాయల ఆస్తులు ఎలా సమకూరాలని ఆయన ప్రశ్నించారు. తాను ఎక్కడ కూడా అవినీతికి పాల్పడలేదని అవినీతికి పాల్పడే వ్యక్తులు ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున యువకులు మహిళలు పెద్దలు%దీ=ా% పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు వైశాఖ పురంలో కావాలి కారుల సంఘం రాష్ట్ర నాయకులు గోవిందు పెబ్బేర్‌లో %ూాఖ% యూత్ సభ్యులు 300 మంది శాఖాపురం గ్రామానికి చెందిన 103 మంది మహిళలుతో పాటు పలువురు కార్యకర్తలు నాయకులు పార్టీలో చేరారు వీరికి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈనెల 30 తారీఖున జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అమలు అవుతాయని మహిళలకు 2,500 ఆర్థిక సహాయం ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం రైతు భరోసా వరి ధాన్యం క్వింటాలుకు ప్రస్తావిస్తున్న 2000 రూపాయలకు 500 కలిపి 2500 రూపాయలు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇంటికి ఆరు లక్షల ఆర్థిక సహాయం అర్హులైన ప్రతి ఒక్కరికి 4000 పింఛను రెండు లక్షల ఉద్యోగాలు తోపాటు అనేక పథకాలను అమలు చేస్తుందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను దీవించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ పెబ్బేరు మండల అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అవినీతి ఆలను ఇంటికి సాగనంపుదాం : కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి




**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** అవినీతికి పాల్పడి కోట్ల రూపాయలు సంపాదించిన బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని రానున్న ఎన్నికలలో ఇంటికి సాగనంపుదామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని వాగులలో ఇసుకను, చెరువులలో నల్ల మట్టిని అమ్ముకుని కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. చెక్ డ్యాంలు, బీటీ రోడ్లలో కమీషన్లు తీసుకోవడంతో కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేశారని తెలిపారు. 2014 ఎన్నికలలో 40 లక్షలు అప్పు ఉందని ఎన్నికల అఫిడవిట్లో చూపించారని, ఇప్పుడు జరిగే ఎన్నికలలో 70 కోట్ల ఆస్తులున్నట్లు చూపెట్టారని, అవినీతికి పాల్పడకుండా 9 సంవత్సరాలలో ఇన్ని కోట్లు ఎలా సంపాదించాడని ప్రశ్నించారు. జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి సొంత గ్రామమైన పెద్ద మునగాలచేడు, కందూరు అనుబంధ గ్రామమైన వడ్డేపల్లి, గ్రామాలలో తప్ప ఏ గ్రామంలోనైనా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారా... అని ప్రజలను అడిగారు. ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాత్రం గూడు లేని వారికి ఇండ్లు నిర్మించకుండా అవినీతికి పాల్పడిన సొమ్ముతో హైదరాబాదులో 100 కోట్ల రూపాయలతో అద్దాలమేడను నిర్మించుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మండలంలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని ప్రతి వారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు చేతి గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, దేవరకద్ర నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, మండల అధ్యక్షులు తోట శ్రీహరి, మాజీ జెడ్పిటిసిలు బాల నర్సింలు, రామన్ గౌడ్, మాజీ మండలాధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు రాములు, బాలయ్య ఆజం, నాయకులు ఖాజా మొయినుద్దీన్, ఎరుకలి ఆంజనేయులు, దశరథ రెడ్డి, రవీందర్ రెడ్డి, నవీన్ చారి, శరత్ కుమార్ రెడ్డి, బందీశ్వర్, నిరంజన్ గోరి, రవి, ప్రేమ్, మోహన్, పాల్గొన్నారు.

## డిసెంబర్ ఒకటో తారీకు పాఠశాలలకు సెలవు ప్రకటించాలి

### - టిపిఎస్టియు జిల్లా అధ్యక్షులు ఆర్ రమేష్ కుమార్

**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 30 తారీఖు ఎన్నికలు ముగిసిన తర్వాత ఎన్నికల సిబ్బందికి సామాగ్రి అంతా అప్ప చెప్పడానికి మధ్య రాత్రి 12 గంటలు కూడా కావచ్చును డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి వారి వారి సొంత స్థానాలకు చేరుకోవడానికి రాత్రి రెండు మూడు గంటలు కావచ్చును కావున మరుసటి రోజు విధులకు హాజరు కావాలంటే ఇబ్బందిగా ఉంటుంది ఉన్నతాధికారులు గమనించి స్పందించి డిసెం బర్ ఒకటో తారీకు నాడు పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కోరుకుంటున్నాం టిపిఎస్టియు జిల్లా అధ్యక్షులు ఆర్ రమేష్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

## దేవరకద్రలో ఇంటింటి ప్రచారం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని బుధవారం నాడు స్థానిక ఐదో వాడు ఆరో వార్డులో ముమ్మరంగా. టిఆర్ఎస్ మండల నాయకులు ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నారు రాబోయేది తెలంగాణ రాష్ట్రమే అంటూ తెలంగాణ రాష్ట్రం వస్తేనే మళ్లీ ప్రజలకు రైతులకు అందరికీ అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరిస్తూ గుర్తుల బ్యాలెట్ చూపిస్తూ ప్రతి ఒక్కరికి వివరిస్తూ ముమ్మరంగా ప్రచారాలను కొనసాగిస్తున్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు మాజీ ఎంపీటీసీ వెంకట్ రాములు వార్డు మెంబర్లు బాలరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో ఇంటింటి ప్రచార కార్యక్రమం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. కార్యకర్తలు ప్రజలతో మాట్లాడుతూ మళ్ళీ బి ఆర్ ఎస్ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలకు సరైన పరిష్కారం దొరుకుతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ మళ్లీ చీకటిమయం అవుతుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజార్టీతో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో జగన్నాథం నాయుడు,మాజీ ఎంపీటీసీ దామోదర్ గౌడ్, వెంకటేష్, ప్రసన్నకుమార్, రాజేష్, చంద్రుడు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పుట్టుచీర మహోత్సవంలో పాల్గొన్న జిఎంఆర్

### - శాలువతో సన్మానించిన కర్ణాటక ముస్లిం సెక్రటరీ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన కావలి మల్లేష్, రాణి, దంపతుల కూతుర్ల పుట్టు చీర మహోత్సవంలో పాల్గొన్న దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జీ. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా కర్ణాటక నుండి వచ్చిన ముస్లిం కర్నాటక సెక్రటరీ జిఎంఆర్‌కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఉప సర్పంచ్ నీలి నరసింహులు, దేవరకద్ర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అరవింద్ రెడ్డి, ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ నిర్వహణకు శిక్షణ పొందిన సిబ్బంది సిద్ధం

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి



గద్వాల మేజర్ న్యూస్: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాల లో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 4 లక్షల 94వేల 5 వందల నలభై మూడు ఓటర్లలో ఇప్పటి వరకు 3 లక్షల 54 వేల 9 వందల మూడు ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన 1 లక్ష 39 వేల 6 వందల నలభై ఓటర్లకు త్వరితగతిన ఓటరు సమాచార స్లిప్పులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో 71 వేల 419 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు ఆర్డర్ పెట్టామని, ఇప్పటివరకు 65 వేల 719 ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశామని అన్నారు. ఇంకా 5700 ఓటరు గుర్తింపు కార్డులు రావలసి ఉందని, ప్రింటింగ్ వారితో సమన్వయం చేసుకున్నామని, వీటిని త్వరితగతిన పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జోగులాంబ గద్వాల్ జిల్లాలోని 2 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో గద్వాల్ కు 2 బ్యాలెట్ యూనిట్లను ఆలంపూర్ కు ఒక బ్యాలట్ యూనిట్ల ను వినియోగిస్తున్నామని, రెండవ బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని, ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు. పోలింగ్ నాడు విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు నవంబర్ 25 నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. గద్వాల్ జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచార నిమిత్తం రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాసులు , ఎన్నికల సుపెరిటెన్డెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీపథకాలకు ప్రజలు మోసపోవద్దు

### - బిజెపి ఎంఎల్ఎ అభ్యర్థి మితున్ సతీమణి రోషిణి





**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** బీసీ బంధిస్తాం, డబుల్ బెడ్ రూమ్ ఇస్తాం, ఎస్టీ బంద్ ఇస్తామని చెప్పి లిస్టులు రాసింద్రు ఆ లిస్టులో బి ఆర్ ఎస్ నాయకుల పేర్లు ఉన్నాయని బిజెపి నాయకులన్నారు. బుధవారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మితున్ రెడ్డి సతీమణి రోషిణి సిరుమల్ కుచ్చా తండా ,హనుమాన్ తండా,నీల్యా నాయక్ తండా,లచ్చి రాంతండాలో ప్రచారకార్యక్రమం నిర్వహించారు. రోషిని మాట్లాడుతూ, గ్రామంలో సిసి రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీలు ఇంటింటికి నీళ్లు ,ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కట్టించింది నరేంద్ర మోడీ ప్రభుత్వమన్నారు. గర్భిణీ స్త్రీలకు ఇంద్రధనస్సు పథకం కింద పోషక ఆహారాన్ని ఇస్తున్నది బిజెపి ప్రభుత్వమే అన్నారు. కరోనా సమయంలో తల్లి చనిపోతే కొడుకు చూడలేని పరిస్థితి, తండ్రి చనిపోతే బిడ్డ చూడలేని దుస్థితి, అలాంటి పరిస్థితుల్లో మన కోసం ఉచిత కరోనా టీకాలు వేయించి కాపాడుకున్నది ఎవరమ్మా ప్రధాని నరేంద్ర మోడీ కాదా అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాణాలు కూడా నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోడీ కదా అన్నారు. తండాలలో యువకులు డిగ్రీలు పీజీలు చేసింది గ్రూప్ వన్ ,గ్రూప్ త్రీ ,గ్రూప్ ఫోర్ ,నోటిఫికేషన్ అన్నారు. వాటి దరఖాస్తు ఫారంల మీద 220 కోట్లు దండుకున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.ఉద్యోగాలు వస్తాయని యువకులు పరీక్షలు రాసింద్రు కానీ ఆ పరీక్షల పేపర్లు కూడా లీఖులు చేసి వారి జీవితాలతో కేసీఆర్ ఆడుకుంటున్నాడని మండిపడ్డారు. నరేంద్ర మోడీ గిరిజన బిడ్డలు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు చేయాలనే ఉద్దేశంతో సమ్మక్క సారక్క పేరుమీద గిరిజన విశ్వవిద్యాలయాన్ని తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నారని గుర్తుచేశారు. మరో వ్యక్తి కాంగ్రెస్ పార్టీ నుంచి వస్తున్నాడు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కృషి పాలమూరు ప్రజల ఆధార అభిమానంతో గెలిచి రెండున్నర సంవత్సరాలు ఎమ్మెల్యేగా కొనసాగిన తర్వాత ఎన్నికల్లో ఓడిన వెంబడే నమ్మిన సిద్ధాంతాన్ని నమ్ముకున్న కార్యకర్తలని వదిలి తన స్వలాభం కోసం పదెండ్లు పాలమూరును వదిలి వెళ్ళిన వ్యక్తిని ప్రజలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం వస్తే రైతులకు వరి క్వింటాలకు రూ :3,100 మద్దతు ధర ఉండదన్నారు. రైతు ఎకరాకు వాడుకునే యూరియా పై బస్తాకు 2066 ఉంటే 269 రూపాయలకే ఇస్తున్నాడు నరేంద్ర మోడీ. ఒక ఎకరాకు దాదాపు 24 వేల రూపాయలు సబ్సిడీ ఒక రైతుకు వస్తుంది. ఇప్పటివరకు తొమ్మిదిన్నర సంవత్సరాలు అవుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం లేదు. నరేంద్ర మోడీ పేదల కోసం ఉచితంగా ఐదు కిలోల బియ్యం ఇస్తున్నాడు మరో ఐదు సంవత్సరాలపాటు ప్రతి ఒకరికి ఐదు కిలోల చొప్పున ఉచిత రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బిజెపి ఎం ఎల్ ఎ అభ్యర్థి మితున్ రెడ్డిని గెలిపిస్తే మీ ఇంటికి లక్ష్మీదేవి రూపాన సంక్షేమ పథకాలు వస్తాయని అన్నారు. ప్రతి తండాను ఒక పరిశుభ్రమైన కాలనీల మాదిరిగా అభివృద్ధి చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత మితున్ తీసుకుంటానన్నారు. మూడోసారి బీఆర్ఎస్ ను గెలిపిస్తే కబ్జాలు బెదిరింపులు అరాచకాలు దౌర్జన్యాలు ఎక్కువ అవుతాయన్నారు. ప్రచార కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మిథున్ రెడ్డి సతీమణి రిషిక ,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు క్రిస్టియన్ నాయక్,పట్టణ అధ్యక్షులు నారాయణ యాదవ్ ,వార్డు ఇన్చార్జి గడ్డ బుచ్చన్న, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫరూక్, మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయశ్రీ, జిల్లా అధ్యక్షురాలు వేనమ్మ, మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## నేడు అచ్చంపేట నియోజకవర్గానికి డా.విశారదన్ మహారాజ్ రాక

### - ధర్మ సమాజ్ పార్టీ అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి చింత సాయిబాబు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నేడు అచ్చంపేట నియోజకవర్గానికి ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ రావడం జరుగుతుందని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి చింత సాయిబాబు ఒక ప్రకటనలో తెలిపారు బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యం అధికారంలోకి వస్తే ఎలా ఉంటుందో ధర్మ సమాజ్ పార్టీ చూపిస్తుందని అచ్చంపేట నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరూ రాజ్యాధికారం కోసం జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో ధర్మ సమాజ్ పార్టీ – ధర్మ యుద్ధ ప్రచారానికి అత్యధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు ఎన్నికల ప్రచార కార్యక్రమం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మధ్యాహ్నం మూడు గంటలకు ఉంటుందని తెలిపారు ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ, మండల, నియోజకవర్గ బీసీ,ఎస్సీ,ఎస్టీలు ప్రజలు అందరూ పాల్గొని సత్యాన్ని తెలుసుకొని ధర్మం వైపు నడవాలని పిలుపునిచ్చారు ధర్మ సమాజ్ పార్టీ అధికారంలోకి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి మొదటి ప్రాధాన్యత ఇస్తామని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు రవి,చంద్రశేఖర్,మల్లేష్, ఓయూ పీ హెచ్ డి స్కాలర్ పరమేష్.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ మున్సిపాలిటీలోని ఈనెల 10 వ తేదీ నుంచి 2022 23 పనులకు కు సంబంధించిన రికార్డులను రాష్ట్ర ఆడిటర్ డిపార్ట్మెంట్ జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ ఆడిటర్ టి వెంకట రాములు మరికొంతమంది అధికారులు రికార్డ్లను పరిశీలించారు. 2022 23 సంవత్సరానికి సంబంధించిన రికార్డులను ఏడవ తేదీ సంబంధిత ఆడిట్ అధికారులకు అప్పజెప్పాల్సిన అధికారులు రెండు రోజులపాటు రికార్డులను ఆలస్యంగా అందజేశారని ఆడిట్ అధికారులు తెలిపారు. 2022 23 కు సంబంధించిన పనులను అల్లంపూర్ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు తీర్మానం చేసిన పనులను ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంబి రికార్డులలో కానీ పనులకు సంబంధించిన పూర్తిస్థాయిలో అన్ని సక్రమంగా ఉండాలని అలా లేనిచో వాటికి సంబంధించిన నివేదికను సంబంధిత జిల్లా కలెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ అధికారులకు నివేదిస్తామన్నారు. రికార్డులలో ఏమైనా తప్పు ఒప్పులు ఉంటే వాటికి సంబంధించిన వాటి గురించి కూడా పై అధికారులకు నివేదించడం జరుగుతుందని ఆడిట్ అధికారులు తెలిపారు. ఈ ఆడిటు లో సీనియర్ ఆడిటర్ జె .రామేశ్వర్ ఈ .సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మహిళా అదృశ్యం



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండలం గుందిమల్ల గ్రామానికి చెందిన ఓ మహిళ అదృశమైందని అలంపూర్ ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మాల చిన్న బ్రహ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన భార్య మాల జాస్మిన్ 38 సంవత్సరాలు ఈనెల 19వ తేదీన తెల్లవారుజాము నుండి కనిపించడం లేదని భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు వీరికి ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉందని తెలిపారు. ఈ నెల 18వ తేదీ నేను మద్యం తాగి నా భార్యతో గొడవపడ్డానని భర్త తెలపడం జరిగిందన్నారు 19వ తేదీ తెల్లవారుజామున కనిపించకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలలో ఊరు బయట ప్రదేశాలలో మా బంధువుల పిల్ల దగ్గర వెతకడం జరిగిందన్నారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని ఎస్ఐ రమేష్ తెలిపారు.

## మైనార్టీ డిక్లరేషన్ ను ప్రచారం చేస్తున్న మైనార్టీ సభ్యులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:**అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లింలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మైనార్టీ డిక్లరేషన్ లో భాగంగా ఆర్థిక అభివృద్ధి, మైనార్టీలతో సహా వెనుకబడిన తరగతులకు ఉద్యోగాలు విద్య మరియు సంక్షేమ పథకాలకు హామీ ఇవ్వబడుతుంది. నిరుద్యోగ మైనార్టీ యువతి యువకులకు సబ్సిడీ రుణాలు సౌకర్యం కల్పిస్తుంది. అబ్దుల్ కలాం గిఫ్ట్ ఎడ్యుకేషన్ స్కీం ద్వారా, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, ఇతర మైనార్టీ యువతకు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఉర్దూ మీడియం టీచర్లకు ప్రత్యేక డిఎస్సి నిర్వహించబడుతుంది. జామియా మసీదులో ఇమామ్ మోసంలకు నెలకు 10,000 నుండి 12 వేల రూపాయలు ఇవ్వబడుతుంది. మైనార్టీ స్మశాన వాటికాలను పరిరక్షించుకోవడంతోపాటు భూమిని కేటాయిస్తాం. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మైనార్టీ కుటుంబాల అందరికీ, ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటాయిస్తాము. మైనార్టీ కొత్తగా పెళ్లయిన జంటకు ఒక లక్ష అరవై వేల రూపాయలు ఇస్తామని, మైనార్టీ స్టేట్ సెక్రటరీ అమ్జాధ్ అలి,మరియు లతీఫ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రహీం భాయ్, లతీఫ్ సుల్తాన్ ,సయ్యద్, రఫీక్,ఎండి నజీర్, కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఉప సర్పంచ్ నీలి నరసింహులు, వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అబ్జర్వర్లు విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలి

### - జిల్లా సాధారణ పరిశీలకులు పి.వసంత కుమార్

**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లాలో పోలింగ్ రోజు మైక్రో అబ్జర్వర్లు విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని జిల్లా సాధారణ పరిశీలకులు పి.వసంత కుమార్ అన్నారు. బుధవారం ఐ.డి.ఓ.సి సమావేశ హాల్ నందు ఏర్పాటు చేసిన మైక్రో అబ్జర్వరు లు పోలింగ్ రోజున చేపట్టే విధివిధానాల శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు పి.వసంత కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకుల విధులు కీలకమని అన్నారు. తప్పక చెక్ లిస్ట్ ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్ల పోలింగ్ రోజున పోలింగ్ బూత్ లో జరిగే పోలింగ్ ప్రక్రియను పరిశీలన చేయడానికి నియమించడం జరుగుతుందని , బూత్ లో ప్రతి అంశాన్ని పరిశీలన చేయాలని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు ఈ నెల 29 న డిస్ట్రిబ్యూసన్ కేంద్రంలో హాజరు కావాలని , పోలింగ్ రోజున ఉదయం 5.30 కి మాక్ పోలింగ్ నిర్వహణ, మాక్ పోలింగ్ 50 ఓట్లు వేశారా లేదా పరిశీలన చేయాలని సూచించారు. పి.ఓ ఒక్కరికి సెల్ ఫోన్ అనుమతి ఉన్నదని తెలిపారు. పి.ఓ డైరీ లో అన్ని సంఘటనలు ఎప్పటికప్పుడు నమోదు చేసే విదానాన్ని పరిశీలన చేయాలని, ఎంత మంది పోలింగ్ ఏజెంట్లు హాజరు అయినది లేనిది తప్పక చూడాలని అన్నారు. ముఖ్యంగా ఈ.వి.ఎం లు సరిగా అనుసంధానం చేసి మాక్ పోలింగ్ తర్వాత క్లియర్ బటన్ నొక్కరా లేదా పరిశీలించాలని సూచించారు. ఈ.వి.ఎం లు ప్రాపర్ గా సీల్ చేయడాన్ని పరిశీలించాలని, 17ఏ అలాగే 17సి ఏజెంట్లకు ఇచ్చారా పరిశీలన చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు పరిశీలన చేయాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లలకు రెండో శిక్షణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఉంటుందని అన్నారు. మైక్రో అబ్జర్వర్ల లు పోలింగ్ ముగిసిన అనంతరం సాధారణ పరిశీలకులకు రిపోర్ట్ లు సబ్మిట్ చేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ లో ప్రశాంతంగా నిబద్ధతతో పనిచేయాలని పరిశీలనకు ప్రాధాన్యత ఉండాలని , విధులు అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని మైక్రో అబ్జర్వర్లు కు ఆదేశించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పోలింగ్ రోజు విది విధానాలు,ఈ.వి.ఎం అనుసంధానం, పని చేయు విధానం గురించి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాసులు, డి.ఎల్.పి.ఓ వెంకట్ రెడ్డి , నాగేంద్రం , లక్ష్మణ్ , సి సెక్షన్ సుపెరితెన్డేంట్ నరేష్, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలలో మనమే నెంబర్ వన్



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి సతీమణి, పెద్దమునగాల చేడు సర్పంచ్ విజయలక్ష్మి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కందూరు, గౌరీ దేవి పల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశారని, ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేశారని, కృష్ణ నీటితో చెరువులను నింపడం జరిగిందని, తండాలను గ్రామ పంచాయతీలు చేశారని గుర్తు చేశారు. మండల పరిధిలోని కందూర్ పెద్దవాగులో చెక్ డ్యాంలు నిర్మించి కృష్ణ నీటిని వాగులో పారించి వాగు పరిసర గ్రామాలైన కందూరు, పొన్నకల్, పెద్ద మునగాలచేడు, గౌరిదేవిపల్లి, గుడిబండ, శాఖాపూర్, బలిజపల్లి, కన్మనూర్, వర్నే, ముత్యాలంపల్లి, గ్రామాలలోని చెరువులను నింపి సాగునీటిని అందించారని తెలిపారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి ఆలన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రమేష్ గౌడ్, ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నరేందరా చారి, మమత, సరిత, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజలు ఎన్నికల ప్రక్రియపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తిప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకం, ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులదే కీలక పాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. బుదవారం వనపర్తి పట్టణంలోనీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పి.ఒలకు, ఎ.పి.ఓలకు రెండొవ విడత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ పై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడానికి ఎన్నికలు నిస్వార్ధంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడం ఎంతో అవసరమని సూచించారు. ఎన్నికలలో ముఖ్యంగా ఓటరు జాబితా, ఈవీఎం ఓటింగ్ మెషిన్లు, ఎన్నికల అధికారులు ముఖ్యమైన అంశాలనీ అన్నారు.పీ,ఎపీఓ లకు ఎన్నికల నిర్వహణ కు కావలసిన సంపూర్ణమైన శిక్షణా అందిస్తున్నామని, ప్రిసైడింగ్ ఆఫీసర్ అన్ని నిబంధనలు తెలుసుకొని ఎన్నికల నిర్వహణాలో ఏ చిన్న తప్పు లేకుండా బాధ్యతయుతంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పీఓ, ఎపీఓలు ఆ పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు నిర్వహించే పూర్తి అధికారం కలిగి ఉంటారని, తనపై తనకు ఒక గట్టి నమ్మకం, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనీ, ప్రజలు ఎన్నికలపై విశ్వాసాన్ని నిలబెట్టాలనే సంకల్పంతో పనిచేయాల్సి ఉంటుందని ఉద్బోధించారు. చిన్న తప్పు జరిగినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. అందుకే ఎన్నికల నియమావళి, నిబంధనలు బాగా ఆకళింపు చేసుకోవాలని, అణువంత అనుమానం ఉన్న శిక్షణ ద్వారా నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బుదవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 351మంది పి.ఒ.,ఎ.పి.ఒలకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భనలో నోడల్ అధికారి ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్, నోడల్ అధికారి ఈవీఎం మేనేజ్ మెంట్ , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

### - ఈటెలకు వినతిపత్రం అందించిన విలేకరులు





**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విలేకరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని కోరుతూ, మాజీ మంత్రి, బీజేపీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ కు విలేకరులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సభలో ఈటెల ప్రస్తావిస్తూ...విలేకరులను ఎమ్మెల్యే చిట్టెం బెదిరిస్తున్నారని, తాను గెలిచాక అంతు చూస్తామని అనడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇలాంటి చర్యలను పార్టీలు, సంఘాలకు అతీతంగా ఖండించాలని, ప్రజలే బీఆర్ఎస్ అభ్యర్థి కి గుణపాఠం చెప్పాలని సూచించారు. అనంతరంవిలేకరులు అందరూ ముక్తకంఠంతో ఖండించారు. సీనియర్ పాత్రికేయులు అంజన్ ప్రసాద్, సురేందర్, గురుప్రసాద్, ఎల్లారెడ్డి, నవీన్ కుమార్, అనంత ప్రసాద్, పృథ్వీరాజ్, కతలప్ప, కార్తీక్, గోవింద్, అమ్మపల్లి శ్రీనివాస్, నూర్ పాషా, సురేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమయ్య దర్శనం.. సర్వపాపహరణం..



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** కొలిచిన వారికి కొంగుబంగారం, పల్లెజనుల ఆరాధ్య దైవంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. కురుమయ్యను దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. కురుమయ్య కొండకు భక్తుల తాకిడి అధికమైంది. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు క్యూలైన్లలో బారులు తీరి స్వామివారిని బుధవారం దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. స్వామి వారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని పల్లెజనుల నమ్మకం. స్వామివారికి దాసంగాలతో భక్తులు మొక్కులు సమర్పించారు. స్వామివారి దర్శనం అనంతరం జాతరమైదానంలోని వ్యాపార సముదాయాలు యాత్రికులు భక్తులతో కురుమూర్తి కొండ పులకరించింది. శ్రీ కురుమూర్తి స్వామి మొదటి హుండీ లెక్కింపు రూ,20,69,089ల ఆదాయం ఈనెల 19 న అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ కురుమూర్తి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కుల రూపేనా హుండీలో వేసిన కానుకలను బుధవారం దేవస్థానం ఈవో మదనేశ్వర్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి దేవస్థానం ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాసులు సమక్షంలో మొదటి హుండీ నీ లెక్కించడం జరిగింది రూ,20,69,089 ల ఆదాయము దేవాలయానికి వచ్చినట్లు వారు తెలిపారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాలకమండలి,సభ్యులు శ్రీనివాస్ రెడ్డి గూడూరు, వడ్డేమాన్ నాగరాజు వెంకటేశ్వర్ రెడ్డి ఆలయ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల పనితీరుపై అవగాహన ఉండాలి

### - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎలక్ట్రానిక్ యంత్రాల విషయంలో ప్రతి విషయంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన ప్రిసైడింగ్ సహాయ, ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎంలపై రెండోవ విడత ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు. కలెక్టర్ హాజరై ఈవీఎంల నిర్వహణ తదితర అంశాలను వివరించారు. ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ సజావుగా నిర్వహించేలా ఈవీఎం, వీవీ ప్యాట్ ల నిర్వహణపై అవగాహన కలిగించడంతో పాటు అనుసరించాల్సిన విధానాలు, పోలింగ్ అనంతరం చెక్ లిస్ట్ ప్రకారం అందజేయాల్సిన వివిధ పత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. సిబ్బందికి 32 ట్రైనింగ్ ఈవీఎంలతో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో శిక్షణ నోడల్ అధికారి నర్సింగరావు, డిఇఓ గోవిందరాజులు, నోడల్ అధికారులు కృష్ణ, చంద్రశేఖర రావు, ఈవీఎంల ట్రైనర్ రాఘవేందర్, శ్రీకాంత్, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కసిరెడ్డితోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యం

### - కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి తోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లపై ఇంటింటి ప్రచారం చేశారు. కొత్తవారికి అవకాశం ఇవ్వాలని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సమర్ధవంతమైన నాయకుడు నారాయణరెడ్డి అని కసిరెడ్డి మాధవి పేర్కొన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వంతో కల్వకుర్తి నియోజకవర్గం ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు చందంగా ఉందన్నారు, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులే బాగుపడతారనీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మధవి రెడ్డి అన్నారు. మీ ఇంటి బిడ్డా మీ కుటుంబ బిడ్డగా వస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు, కాంగ్రెస్ తోనే ఈ ప్రాంత అభివృద్ధి కల సార్థకమవుతుందన్నారు, ప్రతి ఒక్కరు ఈనెల 30 తేదీన చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కసిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు ఉన్నారు.

## ప్రాజెక్టుల నుంచి పంటలు పండే విధంగా సాగు నీరు తెచ్చాను

### - మండలం గ్రామాల, తండాల్లో ఎన్నికల ప్రచారం చేసిన మంత్రి







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వానలు కురవకపోయినా ప్రాజెక్టుల ద్వారా పంటలు పండే విధంగా సాగునీళ్లు తీసుకువచ్చానని మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారు. బుధవారం వనపర్తి మండలం లోని గ్రామాల,తండాల్లో మంత్రి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు నీటి తో పొలాలను సస్యశ్యామలంగా మార్చానన్నారు. మిట్ట ప్రాంతంలో ఉన్న వ్యవసాయ పొలాలకు మినీ లిఫ్ట్ లను ఏర్పాటు చేసి రైతులకు చేదోడుగా నిలిచానని ఆయన చెప్పారు. సాగునీటి రాకతో నేడు ఎక్కడ చూసినా ధ్యానపు రాశులు కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు. ఎవరు వచ్చి పనులు అడిగినా కాదనకుండా పని చేశానని ఆయన వివరించారు. సిఎం కేసిఆర్ వ్యవసాయశాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారని, అయితే, దేశ వ్యాప్తంగా అందరిచూపు తెలంగాణ వ్యవసాయం వైపు చూసేలా పని చేసానని ఆయన చెప్పారు. నాలుగు నెలలుగా ఒక్క చుక్క వాన లేదని,కానీ, 15 చెక్ డ్యామ్ లు కట్టించి వ్యవసాయానికి ఇబ్బంది లేకుండా చేసానని ఆయన వెల్లడించారు. వ్యవసాయం పెరుగుతుందని, భవిష్యత్తు లో అందరు వ్యవసాయం వైపు వస్తారన్నారు. దూప అయ్యినప్పుడు బావి తవ్వించడం కాదని, ముందే గ్రహించి బావి తవ్వించడమే తెలివైన వారి లక్షణమన్నారు. తెలంగాణ రాకముందు రూ.200 ఫించన్ ఉండేదని, తెలంగాణ వచ్చిన తరువాత రూ.2వేల వరకు పెంచినామని, భవిష్యత్తులో దశలవారీగా రూ.5 వేల వరకు పెంచుకుంటామన్నారు. రైతు భీమా తరహాలో పేదలందరికీ రూ.5 లక్షల బీమా కల్పించాలని కేసీఆర్ బీమాను అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళందరు సంతోషంగా ఉండాలని వారికి సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3 వేలు అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లా పెరుగుతుందో అట్లాగే సంక్షేమ పథకాలను పెంచుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఎలాంటి పైరవిలు లేకుండా అన్ని ఆన్ లై న్ ద్వారా చేయడం ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అందరిని క్యాంపు కార్యాలయంకి పిలిపించి అన్నం పెట్టి వారికీ సిఎం సహాయ నిధి, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఇస్తున్నానని మంత్రి చెప్పారు. కెసిఆర్ ఏం చేయలేదని కాంగ్రెస్ వాళ్లు చెబుతున్నారు, మరి 6 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నారు కదా..! రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్ ఇవ్వలేదన్నారు. 50 ఏండ్లు అధికారం లో ఉన్న ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. మీరు మంచిగా పాలన చేస్తే తెలంగాణ కోసం ఉద్యమం ఎందుకు చేయాల్సి వచ్చిందన్నారు. అన్ని వసతులు కల్పించిన తరువాత వచ్చి రెండు సార్లు కెసిఆర్ ప్రభుత్వం కు ఇచ్చారు మాకు ఒకసారి అవకాశం ఇవ్వండి అని సిగ్గులేకుండా కాంగ్రెస్ అడుకుంటు న్నారని ఆయన చెప్పారు. 5 ఎకరాల లోపు ఉన్నవారికి లక్ష కు మించి క్రాప్ లోన్ బ్యాంక్ వాళ్లు ఇవ్వరని, అలాంటిది రెండు లక్షలు రుణమాఫీ చేస్తాను అని చెబుతున్నారని, 2 లక్షల అప్పు ఇవ్వనప్పుడు రుణమాఫీ ఎలా చేస్తారని, కాంగ్రెస్ మాయ మాటలకు నిదర్శనమన్నారు.అమ్మ చెరువును మంచిగా చేయడం జరిగిందని, అక్కడ గేట్ పెడితే హనుమాన్ గండ్ల చెరువుకు నీళ్లు ఎప్పుడు కావాలంటే అప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లా కేంద్రం అయిన తరువాత అనేక కార్యాలయాలు, ప్రవేట్ సంస్థలు వచ్చాయని, దీనివల్ల చాలా మంది హైదరాబాద్ నుండి తిరిగి వచ్చి ఇక్కడ పని చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో చేసిన పనులు మీ కళ్ల ముందు ఉన్నాయన్నారు. ఈ నెల 30 న జరుగబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీ అందించా లన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ విజయ్, శిక్షణ తరగతుల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి సింగల్ విండో అధ్యక్షులు వెంకట్రావు, రఘువర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, మండల యువజన సంఘం అధ్యక్షులు చిట్యాల రాము, సర్పంచులు శారదా, కవిత, మురళి, మాజీ సర్పంచ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి అభా హెల్త్ కార్డులు క్రియేట్ చేయండి - డిఎంహెచ్వో డాక్టర్ శశికళ



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కొత్త జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి రాజు చేతుల మీదుగా స్టేట్ నుండి వచ్చిన బయోమెట్రిక్ యంత్రాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లకు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సబ్ సెంటర్లలో ఏఎన్ఎంలు, ఎంఎల్పీహెచ్ సిబ్బంది వారి వారి సెంటర్లలో ప్రజలకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డులు క్రియేట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆధార్ కార్డు లింక్ ఉండి.. ఫోన్ నెంబర్ కు ఓటిపి, డెమోగ్రఫీ ద్వారా చేయగా మిగిలిన వారందరికీ ఆధార్ కార్డులు అప్డేట్ చేయనందున వారి ఇంట్లో ఉన్నవారికి, పిల్లలకు ఓటీపీలు రానివారికి, వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రతి ఒక్కరికి అందరికీ అబాకార్డు క్రియేట్ చేసే విధంగా బయోమెట్రిక్ సిస్టం ద్వారా చేయ వచ్చని తెలిపారు. కావున హెల్త్ సిబ్బంది త్వరగా అందరికీ బయోమెట్రిక్ ద్వారా క్రియేట్ చేయాలని, ఎన్నిడి సూపర్వైజర్లు రోజు ఎన్ని క్రియేట్ చేస్తున్నారో రోజు రోజు ఫాలోఅప్ చేసి జిల్లాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఎం రామాంజనేయులు, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్సూద్, సూపర్వైజర్లు సంధ్యారాణి, అక్కమ్మ పాల్గొన్నారు.

## ప్రచార కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు విహెచ్ హనుమంతరావు





**ఆత్మకూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో బుధవారం పలు గ్రామాలలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి ఎన్నికల ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మూలమల్ల గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విహెచ్ హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మక్తల్ నియోజకవర్గం అభ్యర్థి వాకిటి శ్రీహరి కి మద్దతుగా ప్రచారం చేశారు. వాకిటి శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే బడుగు బలహీన వర్గాలకు అనేక పథకాల ద్వారా ఆదుకున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ జూరాల డాం నిర్మాణ కార్యక్రమాలు చేపట్టారని ప్రస్తుతం రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హేయమైన చర్యగా భావించారు తర్వాత అంబేద్కర్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. మూలమల్ల గ్రామంలో కాంగ్రెస్ మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరికి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి దేవాలయాల్లో పూజలు నిర్వహించి చర్చిలో ప్రార్థన చేశారు. అంబేద్కర్, భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణేష్ అను వికలాంగుడిని సన్మానించి మానవత్వం చాటుకున్నారు. అలాగే పలు గ్రామాల్లో కాంగ్రెస్ మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి. పలు పార్టీలకు చెందిన నాయకులకు కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి నేతలు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్రశాంత్ కుమార్ రెడ్డి టీపీసీసీ కల్లుగీత చైర్మన్ రాష్ట్ర నాయకులు నాగరాజు గౌడ్ మాజీ శాసనసభ్యులు సీతా దయాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ మక్తల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్ మండల నాయకులు పరమేష్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వినయ్ కుమార్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా పలు గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.